జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ రోహిత్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశానికి తొలి దళిత ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలు, రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

– నమస్తే నెట్‌వర్క్

జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

అశ్వారావుపేట: జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న భీమ్ రామ్ ఆర్మీ ప్రతినిధులు

మణుగూరు టౌన్: నివాళి అర్పిస్తున్న బీటీపీఎస్ సీఈ బిచ్చన్న, ఉద్యోగులు


భద్రాచలం: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

పాల్వంచ: నివాళులర్పిస్తున్న కేటీపీఎస్ 5,6 దశల సీఈ

అన్నదాన పథకానికి రూ.1.08 లక్షల వితరణ

అన్నదానం రశీదు స్వీకరిస్తున్న దాత

భద్రాచలం, ఏప్రిల్ 5: భద్రాచలం సీతారామచంద్రస్వామిదేవస్థానంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన పథకానికి ఏపీలోని గుంటూరు అగ్రహారం గ్రామానికి చెందిన వేమూరి శ్రీరామచంద్రమూర్తి, లలిత దంపతులు రూ.1,08,009 శుక్రవారం ఆలయ అధికారికి ఆన్‌లైన్ ద్వారా అందజేశారు. తొలుత వారు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ

భద్రాచలం, ఏప్రిల్ 5: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపజేశారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : ఎస్పీ

సిబ్బందిని సత్కరిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 5: సమమస్ఫూర్తి, అంకిత భావమే పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉండాల్సిన ముఖ్య లక్షణమని జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ వివిధ సంఘటనల్లో ప్రజలను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన పోలీస్ సిబ్బందిని శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఎస్పీ ఇన్‌స్పెక్టర్ మడిపెల్లి నాగరాజు, ఇల్లెందు ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, మణుగూరు ఇన్‌స్పెక్టర్ సతీశ్ పాల్గొన్నారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్.. 25 వాహనాలు సీజ్

సారపాక, ఏప్రిల్ 5: సారపాకలోని గాంధీనగర్, ఒడియాక్యాంప్‌లో పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు ఇంటింటికెళ్లి ద్విచక్రవాహనాలకు సంబంధించి వివరాలు నమోదు చేసుకుని సరైన పత్రాలు లేని 25 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించి వాహనాలు తనిఖీ చేసి గ్రామాల్లో కొత్తగా ఎవరైనా అనుమానితులు వచ్చారా కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. అనుమానితులు కనిపిస్తే పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ వారికి సూచించారు. కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్సైలు సుమన్, నాగభిక్షం, 72 మంది సివిల్ పోలీసులు, పారామిలటరీ బలగాలు పాల్గొన్నారు.

ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలి

అశ్వాపురం, ఏప్రిల్ 5: ప్రతిఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో ప్రమీల అన్నారు. శుక్రవారం ఆరీఫా, రోషిని వృద్ధాశ్రమాన్ని ఆమె సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఆశ్రమంలోని వృద్ధులు, అంగన్‌వాడీ టీచర్లతో ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ్రమ నిర్వాహకులు షహనాజ్‌బేగం, మెహరాజ్ దంపతులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నసమారధన

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 5: పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అలంకరణలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అనసమారాధన నిర్వహించారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 5: ఈ నెల 6 నుంచి జరుగనున్న మండలంలోని వినాయకపురం చిలకలగండి ముత్యాల అమ్మవారి జాతర ఏర్పాట్లను సీఐ జితేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సజావుగా సాగేందుకు పోలీస్ బందోబస్తు నిర్వహిస్తామన్నారు. పోలీస్ వారికి సహకరించాలని నిర్వాహకులకు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 5: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పాల్వంచ కు చెందిన భాగి మస్తానయ్య కాకర్లపల్లి గ్రామంలో 15 క్వింటాల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వాహనంలో పాల్వంచకు తరలిస్తున్నాడు. ఈ క్రమంలో అన్నపురెడ్డిపల్లి– వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాన్ని తనిఖీ చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, సీజ్ చేశారు. ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు.

అటవీ సిబ్బందిపై దాడిచేస్తే కఠిన చర్యలు

– జిల్లా అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్

మాట్లాడుతున్న డీఎఫ్‌వో కిష్టాగౌడ్

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 5 : అటవీశాఖ సిబ్బందిపై దాడులు చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్ అన్నారు. పాల్వంచ డివిజన్ ములకలపల్లి మండలంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ పూరపై దాడికి నిరసనగా అటవీశాఖ ఉద్యోగులు ఖండన తెలుపుతూ శుక్రవారం డీఎఫ్‌వోను కలిశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించడం కష్టంగా ఉందని, ఆ పరిస్థితులను వారు డీఎఫ్‌వోకు వివరించారు. అటవీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, ఇలాంటి అమానుష చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. డీఎఫ్‌వోను కలిసిన వారిలో రామకృష్ణ, భాగ్య, గోవిందు, కిషన్, శోభన్, నరేశ్, సురేశ్ పాల్గొన్నారు.

'అడవిబిడ్డలను ఆదరించడం అదృష్టం'

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 5: మండలంలోని ఛత్తీస్‌గఢ్ వలస గొత్తికోయ గ్రామాలను ఐసీడీఎస్ పాల్వంచ సీడీపీవో రేవతి శుక్రవారం సందర్శించారు. దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న క్రాంతినగర్ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించారు. గట్టుమల్ల ప్రాంతంలోని గంటమ్మకాలనీలో ఉన్న అంగన్‌వాడీ టీచర్ బానోత్ జ్యోతి సహకారంతో ప్రభుత్వ పరంగా అంగన్‌వాడీలో చదువుతున్న చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని స్వయంగా ఆమె చేతుల మీదుగా అందించారు.

కృష్ణకుమారి సేవలు ప్రశంసనీయం

చండ్రుగొండ, ఏప్రిల్ 5: చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీవిరమణ పొందిన వాసిరెడ్డి కృష్ణకుమారి దంపతులను శుక్రవారం అయ్యన్నపాలెంలోని లక్ష్య గార్డెన్స్‌లో సన్మానించారు.

కారును ఢీకొని ద్విచక్ర వాహనం దగ్ధం

దమ్మపేట, ఏప్రిల్ 5: కారును వెనక నుంచి ఢీ కొట్టిన బైక్ దగ్ధమైన ఘటన మండలంలోని ముష్టిబండలో శుక్రవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ నుంచి అశ్వారావుపేటలో జరిగే వివాహానికి కారులో కొంతమంది వస్తున్నారు. అశ్వారావుపేటలోని దొంతికుంట ప్రాంతానికి చెందిన మహేశ్‌తోపాటు మరో వ్యక్తి బైక్‌పై అశ్వారావుపేట వైపునకు వెళ్తున్నారు. కారు స్లో అవడంతో వెనక వస్తున్న బైక్ ఢీనడంతో నిప్పంటుకుని బైక్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో మహేశ్‌తో పాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి.

తాటిచెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

పాల్వంచ, ఏప్రిల్ 5: తాటిచెట్టుపై నుంచి కిందపడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని రంగాపురంలో జరిగింది. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం.. వీఎం బంజర గ్రామానికి చెందిన మడకం దేవ (45) మామిడితోటలో కాపాల కోసం రంగాపురం వచ్చాడు. శుక్రవారం అదే మామిడితోటలోని తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు జారీ పడ్డాడు. కుటుంబీకులు 108లో కొత్తగూడెం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫారెస్ట్ అధికారులపై దాడి సరికాదు

నిరసన తెలుపుతున్న ఫారెస్ట్ రేంజర్లు, సిబ్బంది

టేకులపల్లి, ఏప్రిల్ 5 : ములకలపల్లి రేంజ్ పరిధిలో ఫారెస్ట్ అధికారులపై గొత్తికోయల దాడి సరికాదు అని ఫారెస్ట్ రేంజర్ ముక్తార్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఫారెస్ట్ కార్యాలయంలో రేంజర్ ముక్తార్ హుస్సేన్‌ను స్థానిక సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జ్‌లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం ములకలపల్లి రేంజ్ పరిధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ పూరపై దాడిని ఖండిస్తున్నామన్నారు. సిబ్బందిపై దాడులను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రసాదరావు, కృష్ణ, శ్రీను, పవన్‌కుమార్, గాంధీ, రాంమూర్తి, మోహన్, నగేశ్, హతీరాం పాల్గొన్నారు.

బొగ్గు రవాణా టెండర్ రద్దుచేయాలి

టేకులపల్లి, ఏప్రిల్ 5 : కోయగూడెం ఉపరితల గని నుంచి ఇల్లెందుకు బొగ్గు రవాణా టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని టిప్పర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలం కోయగూడెం ఉపరితల గని నుంచి ఇల్లెందు సీహెచ్‌పీకి రెండు సంవత్సరాలకు తక్కువ ధరకు టెండర్ వేసి చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ కనువిప్పు కలిగి టెండరు రద్దు చేసుకోవాలని లారీ అసోసియేషన్ అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు ఆధ్వర్యంలో రెండు రోజులుగా శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం లారీ, టిప్పర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా లారీలపై పనిచేస్తున్న కార్మికులు, ఓనర్లు రోడ్డున పడే అవకాశం ఉందని సింగరేణి ఉన్నత అధికారులు దృష్టిసారించి సమస్య పరిష్కరానికి కృషి చేయాలని కోరారు. రామారావు, సురేశ్, వీరన్న, వెంకన్న, నరేశ్, రవి పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్లు

బాధితురాలికి పర్సు అప్పగిస్తున్న ఆటోడ్రైవర్లు

అశ్వాపురం, ఏప్రిల్ 5: మండలంలోని కొర్సవారిగూడెం గ్రామానికి చెందిన కుంజా సులోచన శుక్రవారం అశ్వాపురం ఆటోస్టాండ్ వద్ద తన పర్సు పోగొట్టుకుంది. ఆటోడ్రైవర్ చల్లగుండ్ల వెంకన్నకు ఆ పర్సు దొరకగా ఆటోయూనియన్ సమక్షంలో పర్సు తెరిచి చూడగా అందులో కొంత నగదు, ఆధార్‌కార్డు ఉంది. ఆధార్‌కార్డులోని అడ్రస్ ప్రకారం యూనియన్ నాయకులు సులోచనకు పర్సును అప్పగించి నిజాయతీ చాటుకున్నారు. ఆటోడ్రైవర్ నిజాయితీని స్థానికులు ప్రశంసించారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు బోళ్ల రమణయ్య, కొమ్ము రాంబాబు, మడిపల్లి రమేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 5 : ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహ్మద్ ఖాసీం సారథ్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని న్యూగొల్లగూడెంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఉమెన్స్ గిల్డ్ అధ్యక్షురాలు డాక్టర్ నూరిమెహరున్నీసా, ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల శ్వేత, కోశాధికారి సోనా, ముఖ్య సలహాదారులు జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు న్యాయం చేయాలి

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 5 : జిల్లాలోని పాల్వంచ పట్టణంలో ఉన్న రిలయన్స్ మార్ట్‌లో స్థానిక హమాలీలకు అన్‌లోడింగ్ పనిఇస్తూ చేసుకున్న ఒప్పందాన్ని అమలుకు సహకరించాలని ఎస్పీ రోహిత్‌రాజును ఏఐటీయూసీ, సీఐటీయూ ప్రతినిధి బృందం కోరారు. శుక్రవారం ఎస్పీని కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏజే రమేశ్, ఎంవీ అప్పారావు, దొడ్డా రవికుమార్, కంచర్ల జమలయ్య, వీరన్న, సత్య, భూక్యా రమేశ్, గట్టయ్య, రాములు పాల్గొన్నారు.

క్వార్టర్ల వివరాలను పొందుపర్చాలి

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 5 : సంస్థ వ్యాప్తంగా ఉన్న క్వార్టర్ల వివరాలను క్వార్టర్స్ నెట్ అప్లికేషన్ నుంచి క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టం(ఎస్ఏపీ)లో పొందుపర్చాలని జీఎం పర్సనల్(వెల్ఫేర్, ఆర్‌సీ) కే.బసవయ్య సూచించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల పర్సనల్ విభాగం, ఎస్టేట్స్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జీఎం ఐటీ రాంకుమార్‌రావు, ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, జీఎం ఈఆర్‌పీ హరిప్రసాద్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఐటీ హరిశంకర్, మేనేజర్ ఎస్టేట్స్ హిర్యా, మేనేజర్ ఐటీ కృష్ణయ్య, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు అనీల్, ప్రవీణవ, కే.శివకుమార్, జీకే కిరణ్‌కుమార్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ ఉషశ్రీ పాల్గొన్నారు.

'పట్టుదల ఉంటే ఏదేనా సాధించొచ్చు'

చర్ల, ఏప్రిల్ 5: పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని మద్ది సుధారాణి నిరూపించిందని ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయుడు బీవీఎస్ఎల్ఎన్ నర్సింహారావు పేర్కొన్నారు. ఈ రోజుల్లో సుధారాణి ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. స్థానిక వాణి విద్యానికేతన్ విద్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కన్నవాళ్లు కాలంచేసినా మేనమామలు, అమ్మమ్మ తాతయ్యల సహకారంతో అత్యంత పట్టుదలతో చదువుకున్న సుధారాణి.. ఆ నాలుగు ఉద్యోగాల్లోనూ విద్యారంగాన్ని ఎంచుకోవడం ప్రశంసనీయమని అన్నారు. తమ పాఠశాలలో ప్రాథమిక విద్య చదివిన సుధారాణికి తానే ఓనమాలు దిద్దించినందుకు గర్వంగా ఉందని శ్రీవాణి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయురాలు మైనేని పద్మజ అన్నారు. అనంతరం సుధారాణిని సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★Experienced Supervisors Needed.
1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రైవేటు లారీలకు బొగ్గు లోడింగ్ పెంచాలి

మణుగూరు టౌన్, ఏప్రిల్ 5: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేటు లారీలకు బొగ్గు లోడింగ్ పెంచాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్యాచారి ఆధ్వర్యంలో కోల్ ట్రాన్స్‌పోర్టు లారీ ఓనర్స్ అసోసియేషన్, గుమాస్తాల సంఘం బొగ్గు ముఠా, డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతి పత్రం అందజేశారు. వై రాంగోపాల్, ఆర్ లక్ష్మీనారాయణ, దుర్గ్యాల సుధాకర్, రామారావు, ఏసుబాబు, మురళీ, శేఖర్‌రెడ్డి, సంతోశ్, రాజు, ఆదర్ల సురేందర్, తోట రమేశ్, జక్కుల రాజబాబు, ఎస్ వీరమల్లు, తూపూడి శ్రీను పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఒకే కుటుంబంలో ముగ్గురికి పోలీసు ఉద్యోగాలు

తల్లిదండ్రులతో ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములు

బూర్గంపహాడ్, ఏప్రిల్ 5: ఒక కుటుంబంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం రావడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో ఏకంగా ముగ్గురు అన్నదమ్ములు పోలీసుశాఖలో కొలువులు సాధించారు. బూర్గంపహాడ్‌లోని అంబేద్కర్‌కాలనీకి చెందిన కేసుపాక నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమారులు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరు తమ కుమారులను కష్టపడి చదివించారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసిన పెద్దకుమారుడు కేసుపాక భాస్కరరావు పోలీసు శాఖలో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించి కొత్తగూడెంలో పనిచేస్తున్నారు. రెండో కుమారుడు కేసుపాక ప్రసాదరావు సీఐఎస్ఎఫ్ ఫైర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించి ఒరిస్సాలో పని చేస్తున్నారు. మూడోవ కుమారుడు కేసుపాక రఘురామ్ ఫైఆర్ కానిస్టేబుల్‌గా కొలువు సాధించాడు. కుటుంబంలో వెల్లివిరిసిన ఆనందం.

నిరుపేద కుటుంబంలో ముగ్గురు కుమారులకు పోలీసుశాఖలో ఉద్యోగాలు రావడం పట్ల తల్లిదండ్రుల మోములో ఆనందం వెల్లివిరిసింది. తాము పడిన కష్టానికి కుమారుల రూపంలో ఫలితం దక్కిందని తల్లిదండ్రులు కేసుపాక నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురికి ఒకే శాఖలో ఉద్యోగాలు సాధించడం తమ కుమారుల అదృష్టమన్నారు.

కాలనీవాసుల సత్కారం

అంబేద్కర్‌నగర్‌లో నివాసముంటున్న ప్రభుత్వ కొలువు సాధించిన కేసుపాక భాస్కరరావు, ప్రసాదరావు, రఘురామ్‌లతో పాటు తల్లిదండ్రులు నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతులకు అంబేద్కర్‌నగర్ వాసులు శుక్రవారం సత్కరించారు. ఒకే కుటుంబంలో ప్రభుత్వ కొలువులు దక్కడం ఎంతో గొప్ప విషయమన్నారు. కాలనీవాసులు తోకల మోహనరావు, రాయల వెంకటేశ్వర్లు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తోకల రవిప్రసాద్, కేసుపాక పుల్లయ్య, కేసుపాక కన్నయ్య, రవికుమార్, బూబమ్మ, సావిత్రి, రాజేశ్, నందిపాటి రాములు, అలవాల దుర్గాప్రసాద్, నందిపాటి పండు పాల్గొన్నారు.

ఘనంగా 'కిడ్స్‌పార్కు' వార్షికోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 : స్థానిక కొత్తగూడెం కిడ్స్ పార్కు టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుక బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, కేరింతలతో పాఠశాల ప్రాంగణం అంతా మారుమోగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూనంనేని పాల్గొన్నారు. బండి లక్ష్మణ్, కాపు సీతాలక్ష్మి, వెంకటేశ్వరరావు, శంకర్, ఆర్.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఆనంద్‌కుమార్, మోహన్ రావు, తిరుపాల్, రాంసింగ్ పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచ, ఏప్రిల్ 5 : మండలంలోని కేశవాపురం– జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం వైభవంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. మేళతాళాలతో అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. దేవస్థాన వేద పారాయణ్‌దారు పద్మనాభశర్మ, రవికుమార్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 5: ఈ నెల 6 నుంచి జరుగనున్న మండలంలోని వినాయకపురం చిలకలగండి ముత్యాల అమ్మవారి జాతర ఏర్పాట్లను సీఐ జితేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సజావుగా సాగేందుకు పోలీస్ బందోబస్తు నిర్వహిస్తామన్నారు. భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని, పోలీస్ వారికి సహకరించాలని నిర్వాహకులకు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

దమ్మపేట, ఏప్రిల్ 5: పట్టణంలోని మల్కారం రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రముఖ వేద పండితులు కామవరపు పురుషోత్తమ శాస్త్రి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వేద పండితుడు విజయ మారుతి శర్మ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జీఏఎన్ వెంకటేశ్వరరావు, నజీముల్లా, నర్సయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

దమ్మపేట, ఏప్రిల్ 5: అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎన్నికల స్క్వాడ్ అధికారి చంద్రశేఖర్ శుక్రవారం పట్టుకున్నారు. దమ్మపేట నుంచి పట్వారిగూడెంకు ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని, ఆటోను సీజ్ చేసి అశ్వారావుపేట ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. 192 విస్కి, బ్రాంది బాటిళ్లు, 24 బీర్ బాటిళ్లు వున్నాయన్నారు. వీటి విలువ రూ.1.42 లక్షలు వుంటుందని చంద్రశేఖర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మణుగూరుటౌన్, ఏప్రిల్ 5: పట్టణంలోని బండారుగూడెం ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు, శివలింగాపురం, గాంధీబొమ్మ సెంటర్, రాజుపేట, బాపణకుంట, కొత్తకొండాపురం, బండారుగూడెం మెయిన్‌రోడ్డు, ఆదర్శనగర్, ఐలమ్మనగర్, శేషగిరి నగర్, అంబేద్కర్ సెంటర్ ఏరియా, సురక్షాబ స్టాండ్ ఏరియా, ఫిష్‌మార్కెట్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చికిత